ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 17-9-2025 సంపుటి : 1 సంచిక :95 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## నెతన్యాహూ జాగ్రత్త.. అది మా మిత్ర దేశం: ట్రంప్ వార్నింగ్

ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలి

ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీని అద్భుతమైన వ్యక్తి



గత వారం గాజాలో కాల్పుల విరమణ కోసం అమెరికా చేసిన ప్రతిపాదనలపై చర్చించేందుకు దోహా లో సమావేశమైన హమాస్ నేతలపై 'సమ్మిట్ ఆఫ్ ఫైర్' పేరుతో ఇజ్రాయెల్ విరుచుకుపడిన విషయం తెలిసిందే.దీనిపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఖతార్ తమకు చాలా మిగతా 2లో

## మన హక్కులు కాపాడుకోవాల్సిందే. పోరాడండి.. లేదంటే చనిపోతారు.

బ్రిటన్‌లో భారీ స్థాయిలో యాంటీ ఇమిగ్రేషన్ ర్యాలీ జరిగింది. లక్షల మంది పైగా ప్రజలు రోడ్లపైకి వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.



లండన్: బ్రిటన్‌లో భారీ స్థాయిలో యాంటీ ఇమిగ్రేషన్ ర్యాలీ జరిగింది. లక్షల మంది పైగా ప్రజలు రోడ్లపైకి వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. మిగతా 2లో

## 15 సెప్టెంబర్ 2023.. రాష్ట్ర ప్రజారోగ్య రంగంలో ఒక గొప్ప రోజు

సీఎంగా పరిపాలన కాలంలో నాకు అత్యంత సంతృప్తిని ఇచ్చిన రోజు

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కేవలం 12

మా హయాంలో ఒకేసారి ప్రభుత్వ రంగంలో 17 మెడికల్ కాలేజీలను సంకల్పించాం

ఇందులో 2023 సెప్టెంబర్ 15న 5 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం



ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య రంగంలో 2023 సెప్టెంబర్ 15వ తేదీ ఒక గొప్ప రోజు అని, ఒక ముఖ్యమంత్రిగా పరిపాలనా కాలంలో తనకు అత్యంత సంతృప్తిని మిగిల్చిన రోజు.. అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తొలి విడతగా ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభించి సోమవారం నాటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య రంగంలో 15 సెప్టెంబర్, 2023 మిగతా 2లో

సీఎం చంద్రబాబు తొలి సంతకంతో నెరవేరిన హామీ

అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న ఫలితాలు

ఏటా డీఎస్సీ.. తుది ఎంపిక జాబితాలో పేరు లేని వారు నిరుత్సాహపడొద్దు: మంత్రి లోకేశ్

ఏపీ మెగా డీఎస్సీలో అర్హత పొందిన అభ్యర్థులందరికీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు

మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా విడుదల అనంతరం ఆయన 'ఎక్స్‌'లో పోస్ట్ చేశారు.

మెగా డీఎస్సీ వాగ్దానం నెరవేరింది. ఈ మైలురాయి నా బాధ్యతను మరింత పెంచింది.

ఈసారి జాబితాలో పేరు లేని వారు నిరుత్సాహపడొద్దు.

హామీ ఇచ్చినట్లు ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం.

సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే చేశారు" అని లోకేశ్ పేర్కొన్నారు.

ఏపీ మెగా డీఎస్సీలో అర్హత పొందిన అభ్యర్థులందరికీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.

మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా విడుదల అనంతరం ఆయన 'ఎక్స్‌'లో పోస్ట్ చేశారు."మెగా డీఎస్సీ వాగ్దానం నెరవేరింది.

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం

మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితా విడుదల

ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

150 రోజుల రికార్డు సమయంలో నియామక ప్రక్రియ పూర్తి

ఇచ్చిన మాట ప్రకారం ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రికార్డు స్థాయిలో కేవలం 150 రోజుల్లోనే ఈ నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఆయన తెలిపారు.



అమరావతి: ఏపీ మెగా డీఎస్సీలో అర్హత పొందిన అభ్యర్థులందరికీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా విడుదల అనంతరం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు."మెగా డీఎస్సీ వాగ్దానం నెరవేరింది. ఈ మైలురాయి నా బాధ్యతను మరింత పెంచింది. ఈసారి జాబితాలో పేరు లేని వారు నిరుత్సాహపడొద్దు. హామీ ఇచ్చినట్లు ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే చేశారు" అని లోకేశ్ పేర్కొన్నారు. మిగతా 2లో

## పరిపాలనకు కలెక్టర్లే వెన్నుముక



- సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సదస్సు జరిగింది.
- ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సమర్థవంతమైన పాలనకు కలెక్టర్లు వెన్నుముక అని అభివర్ణించారు.
- విజన్ స్వర్ణాంధ్ర 2047ను వికసిత భారత్ 2047తో అనుసంధానించామని దీనిని ముందుకు తీసుకు వెళ్లడంతో.. మీ పాత్ర అత్యంత కీలకమని వారితో పేర్కొన్నారు. మిగతా 2లో

## దాదాపు 90 శాతం మెడికల్ కళాశాల పనులు పూర్తయ్యాయి



- పులివెందుల మెడికల్ కాలేజీని సందర్శించిన వైఎస్సార్‌సీపీ నేతలు
- పులివెందుల మెడికల్ కళాశాలను వైఎస్సార్‌సీపీ నేతలు సందర్శించారు.
- మెడికల్ కళాశాల భవనాలను, ఆసుపత్రి భవనాలను, నర్సింగ్ కాలేజీ భవనాలను పరిశీలించారు.

వైఎస్సార్ జిల్లా: పులివెందుల మెడికల్ కళాశాలను వైఎస్సార్‌సీపీ నేతలు మిగతా 2లో

## పవన్ టార్గెట్ వెనుక భారీ కుట్ర - జగన్ ఓ రాజకీయ ఉన్మాది

అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

సోషల్ మీడియాలో జనసేన పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు చేయడాన్ని ఆ పార్టీ సీనియర్ నేత, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా స్పందించారు.

జగన్ ఒక రాజకీయ ఉన్మాది.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు అంటూ మండిపడ్డారు.



సోషల్ మీడియాలో జనసేన పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు చేయడాన్ని మిగతా 2లో

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది

ఎన్నికల సంఘం ప్రధాని మోదీ నియంత్రణలో పనిచేస్తోంది

ఈసీ పూర్తిగా బీజేపీ ఎన్నికల ఏజెంట్‌గా మారిపోయిందని తీవ్ర ఆరోపణ

కర్ణాటక, మహారాష్ట్రలలో జరిగిన ఓట్ల అవకతవకలను ప్రస్తావించిన షర్మిల

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం




## దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దు



- గిరిజన గోత్రాలు, పూజ ఆచారాల ప్రకారం అమ్మవార్ల పూజారుల అంగీకారం పూర్తి అయిన అనంతరమే గద్దెల ప్రాంతంలో నూతన టెక్నాలజీతో పనులను ప్రారంభించడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో డీ పీ ఆర్ పూర్తికాగానే ముఖ్యమంత్రి ముందు సమావేశమై పూర్తి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గిరిజన గోత్రాలు, పూజ ఆచారాల ప్రకారం అమ్మవార్ల పూజారుల అంగీకారం పూర్తి అయిన అనంతరమే మిగతా 2లో

## కీర్తి స్కూల్ కు అనుమతులు ఎలా ఇచ్చారు




:- అనర్హత కలిగిన పాఠశాలల అనుమతులపై అనుమానాలు

:- వన్ టౌన్ ప్రాంతంలోని ఎటువంటి అర్హతలు లేని పాఠశాలల పరిస్థితి ఏంటి

:- కర్నూలు నగరం మరియు జిల్లా లో రేకుల షెడ్లలో స్కూల్ నిర్వహణలు

(న్యాయం న్యూస్ ) సెప్టెంబర్ 16 : ప్రతినిధి కర్నూలు :కర్నూలు నగరం లో ప్రైవేట్ స్కూల్స్ నిర్వహణ అనుమతులు విద్యాశాఖ ఎలా ఇస్తున్నారు ఎటువంటి ప్రామాణికలు తీసుకుంటున్నారు ఇచ్చే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ కు ఆ పాఠశాలలు అర్హతలు కలిగి ఉన్నాయా అనే విషయాలను పరిగణం లో తీసుకుంటూ సోమవారం ఉదయం వన్ టౌన్ ప్రాంతంలోని కవాడి వీధిలో ఉన్నటువంటి కీర్తి హై స్కూల్లో గోడకూలీ యూకేజీ విద్యార్థి రాఖేబ్ మృతి చెందిన ఘటన ఇందుకు ఉదాహరణగా నిలుస్తుంది ఇది ప్రమాదమా మిగతా 2లో

## స్వదేశీ వస్తువుల అమ్మకాన్ని ప్రోత్సహించండి



- బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బసవ సేవ సదన్ లో జీఎస్టీ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.
- ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు.
- భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను అంత్యోదయం వైపు తీసుకెళ్తున్నారు అన్నారు. మిగతా 2లో

## నెతన్యాహూ జాగ్రత్త.. అది మా మిత్ర దేశం: ట్రంప్ వార్నింగ్

ముఖ్యమైన మిత్ర దేశమని.. దానిపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలని ఆ దేశ ప్రధాని నెతన్యాహును హెచ్చరించారు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీని అద్భుతమైన వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ హమాస్‌పై ఎటువంటి చర్యలు తీసుకున్నప్పటికీ ఖతార్ జోలికి మాత్రం వెళ్లొద్దని అన్నారు.కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు ఇటీవల దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. మధ్యవర్తిత్వ సూత్రంపై జరిగిన దాడిగా అభివర్ణించింది. కాగా భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి. మరోవైపు- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆదివారం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. గాజా సమస్యకు పరిష్కారం ఏమిటనేది ఇజ్రాయెల్ అధికారుల్ని అడిగేందుకు ఆయన అక్కడికి వెళ్లినట్లు సమాచారం.మాత్రం తాము చేసిన దాడులను సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడులకు కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా ఏ విధంగా చెప్పిందో.. ప్రస్తుతం తాము కూడా అదే చేశామని అన్నారు.

### మన హక్కులు కాపాడుకోవాల్సిందే. పోరాడండి.. లేదంటే చనిపోతారు.

ఈ నేపథ్యంలో టెస్లా సీఈవో, ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వలసలతో బ్రిటన్ నాశనం అవుతోంది అంటూ కామెంట్స్ చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలపై చర్చ మొదలైంది.బ్రిటన్‌లో యాంటీ ఇమిగ్రేషన్ ర్యాలీ ఎలాన్ మస్క్ స్పందించారు. ఈ సందర్భంగా వీడియోలో మాట్లాడుతూ.. 'భారీగా, అనియంత్రితంగా వస్తున్న వలసలతో బ్రిటన్ నాశనమవుతోంది. వలసల కారణంగా హింస పెరిగిపోతోంది. ఇది ఇలాగే కొనసాగితే హింస ప్రజలందరి వద్దకు వస్తుంది. ఇ?ప్పటికైనా ప్రతిఘటించాల్సిందే.. పోరాడాల్సిందే. మన హక్కులు కాపాడుకోవాల్సిందే. పోరాడండి.. లేదంటే చనిపోతారు.. అని వారికి మద్దతు ఇచ్చారు. చివరగా.. బ్రిటన్‌లో ప్రభుత్వ మార్పు జరగాలని నేను అనుకుంటున్నాను' అని కామెంట్స్ చేశారు.ఇదిలా ఉండగా.. సెంట్రల్ లండన్‌లో జరిగిన ఈ ర్యాలీ యూకే చరిత్రలోనే అతి పెద్దది. ఈ సందర్భంగా ప్రజలందరూ..'మా దేశాన్ని మాకు తిరిగి ఇవ్వండి, పడవలను ఆపండి వంటి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఇక, ఈ ర్యాలీలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఫార్-రైట్ కార్యకర్త టామీ రాబిన్‌సన్ నిర్వహించిన 'యునైట్ ది కింగ్‌డమ్' ర్యాలీ హింసాత్మకంగా మారింది. వలస విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ ప్రదర్శనలో నిరసనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. ఈ ఘటనల్లో 26 మంది పోలీసు అధికారులు గాయపడగా, 25 మందిని అరెస్ట్ చేశారు.మెట్రోపాలిటన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ర్యాలీకి ఊహించిన దానికంటే చాలా ఎక్కువ సంఖ్యలో, సుమారు 1,10,000 నుంచి 1,50,000 మంది ప్రజలు హాజరయ్యారు. ప్రదర్శన చివరి దశలో కొంతమంది నిరసనకారులు అదుపుతప్పి పోలీసులపై బాటిళ్లు విసిరి దాడులకు పాల్పడ్డారు. ప్రత్యర్థి వర్గాల నిరసనకారులను వేరుచేయడానికి ఏర్పాటు చేసిన బారికేడ్లను ఛేదించడానికి ప్రయత్నించారు. ఈ దాడుల్లో నలుగురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో వారిని అడ్డుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఇదే సమయంలో 'స్టాండ్ అప్ టు రేసిజం' సంస్థ ఆధ్వర్యంలో సుమారు 5,000 మందితో వలసదారులకు మద్దతుగా మరో ప్రదర్శన కూడా జరిగింది.

## పరిపాలనకు కలెక్టర్లే వెన్నుముక

అమరావతి : సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సదస్సు జరిగింది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సమర్థవంతమైన పాలనకు కలెక్టర్లు వెన్నుముక అని అభివర్ణించారు.విజన్ స్వర్ణాంధ్ర 2047ను వికసిత భారత్ 2047తో అనుసంధానించామని దీనిని ముందుకు తీసుకు వెళ్లడంతో.. మీ పాత్ర అత్యంత కీలకమని వారితో పేర్కొన్నారు. సమ్మిళిత సంక్షేమం, ఆర్థిక వృద్ధి, మహిళా సాధికారతతోపాటు ప్రాంతీయ సమానత్వంతో సమర్థవంతమైన పాలన అందిస్తామని స్పష్టం చేశారు.సాంకేతికతను స్వీకరించి.. కరుణతో ముందుకు సాగాలని వారిని కోరారు. అలాగే జవాబుదారీతనంతో పని చేయాలంటూ వారికి సూచించారు. పాలన ద్వారా పౌరులను సంతృప్తిపరచడం ప్రామాణికంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బాధ్యతతో, ప్రజా కేంద్రకంగా పాలన సాగించేందుకు ఈ జిల్లా కలెక్టర్ల సదస్సు దోహదపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.కొత్తగా జిల్లా కలెక్టర్లుగా నియమితులైన వారికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. అలాగే వారందరికి శుభాకాంక్షలు సైతం చెప్పారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాలని వారిని ఆయన కోరారు. అందుకోసం పూర్తిగా శక్తిని వియోగించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు ఆ క్రమంలో మీ అందరికి తన పూర్తి మద్దతు ఉంటుందని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ జిల్లా కలెక్టర్ల సమావేశం.. రెండు రోజుల పాటు జరుగుతుంది. సోమవారం ప్రారంభమైన ఈ సదస్సు.. రేపటితో అంటే మంగళవారంతో ముగియనుంది. అదీకాక.. గతం వారం రోజుల్లో రెండు సార్లు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసిన సంగతి తెలిసిందే.

### దాదాపు 90 శాతం మెడికల్ కళాశాల పనులు పూర్తయ్యాయి

సందర్శించారు. మెడికల్ కళాశాల భవనాలను, ఆసుపత్రి భవనాలను, నర్సింగ్ కాలేజీ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు 90 శాతం మెడికల్ కళాశాల పనులు పూర్తయ్యాయన్నారు. వైఎస్ జగన్ ఆధ్వర్యంలో రూ.532 కోట్ల ప్రాజెక్టుతో మెడికల్ కళాశాల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో కేవలం దాదాపు రూ.120 కోట్ల రూపాయలు పనులు మాత్రమే పెండింగ్ ఉన్నాయని.. ఆ పనులు ఈ కూటమి ప్రభుత్వం పూర్తి చేయలేదని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు.టీడీపీ నాయకులు మెడికల్ కళాశాలను సందర్శించి ఫేస్ 3,4 నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద ఫోటోలు దిగి మెడికల్ కాలేజీ పూర్తి కాలేదని ఆవాస్తవాలు మాట్లాడడం సిగ్గుచేటు అని వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ స్వయంగా పరిశీలించి 50 సీట్లకు పులివెందుల మెడికల్ కళాశాలకు అనుమతి ఇచ్చిందని.. అధికారంలో ఉన్న చేతకాని ప్రభుత్వం మెడికల్ సీట్లను వెనక్కి పంపిందన్నారు. కేవలం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ఈ ప్రభుత్వం ఇలాంటి నీచ పనులు చేసిందని వైఎస్సార్‌సీపీ నేతలు నిప్పులు చెరిగారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజాద్ భాష, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వైద్య రంగంపై కూటమి సర్కార్ నిర్లక్ష్యం: భూమనవిద్య, వైద్యానికి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు.

## స్వదేశీ వస్తువుల అమ్మకాన్ని ప్రోత్సహించండి

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బసవ సేవ సదన్ లో జీఎస్టీ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను అంత్యోదయం వైపు తీసుకెళ్తున్నారు అన్నారు. భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన ఈ 11 సంవత్సరాల్లో 25 కోట్ల ప్రజలను దారిద్రరేఖకు దిగువగా ఉన్న వారిని దారిద్రరేఖ పైకి తీసుకువచ్చారని, ఇదే అంత్యోదయానికి మేం చేసిన పరిష్కారమన్నారు.

## దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దు

గద్దెల ప్రాంతంలో నూతన టెక్నాలజీతో పనులను ప్రారంభించడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో డీ పీ ఆర్ పూర్తికాగానే ముఖ్యమంత్రి ముందు సమావేశమై పూర్తి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.దేవుని దగ్గర రాజకీయాలు చేయడం మానుకోవాలని ఇతర పార్టీలకు హితవు పలికారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో రానున్న మేడారం ౦హా జాతరపై సంబంధిత అధికారులతో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి

తిరుపతి: మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు.మహిళలను విద్యావంతులను చేయాలని, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో చర్చించిన అంశాలు కొత్త దిశను చూపిస్తాయన్నారు."మహిళలకు అన్ని రాష్ట్రాల్లో సమాన హక్కులు కల్పించాలి. విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి. వారు విద్యావంతులైతే వృద్ధి సాధించగలం. ఏటా ఇలాంటి సమావేశాలు జరగాలని కోరుకుంటున్నాను. 3 ఏళ్లలో ఏపీకి రాజధాని సిద్ధం అవుతుంది. అప్పుడు అమరావతిలోనూ ఈ సదస్సు నిర్వహించే అవకాశం ఇవ్వాలి. అందరం కలిసి నడిస్తేనే మహిళా సాధికారత కార్యరూపం దాలుస్తుంది." అని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## వీల్ ఛైర్‌లోనే పార్లమెంటుకు వెళ్తా..

బెంగళూరు: రాజకీయాలనుంచి రిటైర్డు అయ్యేది లేదని, ప్రస్తుతం 93ఏళ్లు అని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అయినా వీల్ ఛైర్‌లోనే పార్లమెంటుకు వెళ్తానని మాజీ ప్రధాని దేవెగౌడ అన్నారు. హాసన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెన్నై - బెంగళూరు నేషనల్ ఎక్స్‌ప్రెస్ వే, బెంగళూరు - హైదరాబాద్ హైవేల ప్రాధాన్యత ప్రధానమంత్రికి వివరించానని, వచ్చే బడ్జెట్‌లో ఎక్కువ గ్రాంట్లు రానున్నాయన్నారు.కావేరి, కృష్ణా నదుల నీటి కేటాయింపులు, రోడ్ల విస్తరణ అవసరమన్నారు. అస్కర్ ఫెర్నాండెజ్ కాలంలో శిరాడిఘాట్ వద్ద సొరంగమార్గం నిర్మించాలని ప్రతిపాదనలు సూచించానని, అయితే ఇప్పటికీ సాధ్యం కాలేదన్నారు. వయసు పైబడినా రాజకీయ ప్రయోజనాలకోసం మాట్లాడనన్నారు. 65ఏళ్ల పాటు రాజకీయ జీవనంలో కొనసాగానని, రాష్ట్ర అభివృద్ధికి శక్తికి మించి పోరాటం చేశానన్నారు.

# కీర్తి స్కూల్ కు అనుమతులు ఎలా ఇచ్చారు








(మొదటి పేజీ తరువాయి..)
లేక నిర్లక్ష్యమా అనే కోణాలలో ఆలోచిస్తే కీర్తి హై స్కూల్ గత రెండు దశాబ్దాలుగా ఆ ఇరుకు సందుల్లోనే స్కూలు నిర్వహిస్తూ వస్తుంది దానికి విద్యాశాఖ స్కూలు నిర్వహించడానికి అనుమతులు ఏ విధంగా ఇచ్చారు అనేది ఇప్పుడు ఈ ఘటన సంబంధించి తలెత్తుతున్న ప్రశ్న గతంలో అనుమతులు ఏ ప్రామాణికంగా ఇచ్చారో తెలియదు కానీ పాఠశాలకు మైదానం క్వాలిఫైడ్ అధ్యాపకులు తరగతిగదుల సంఖ్య మున్సిపాలిటీ నుండి భవన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ అగ్నిమాపక శాఖ అనుమతి శానిటేషన్ ఇలా అనేక శాఖలకు సంబంధించి అనుమతులు ఇచ్చాక చివరగా విద్యాశాఖ అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది కానీ పై కనపరిచిన ఏ శాఖకు సంబంధించిన అనుమతులు పరిసరాలను చూస్తే ఎలా ఇస్తారు అనే అనుమానాలు ఎవరికైనా కలుగుతాయి మరి అలాంటప్పుడు విద్యాశాఖ ఏ ఆధారంగా పూర్తి వివరాలు లేకుండా అనుమతులు ఎలా ఇచ్చి ఉంటుంది ఆ ప్రాంతంలో దాదాపు 20 పాఠశాలల వరకు ఇదే పరిస్థితి ఉంది అంటే దాదాపుగా ఏ స్కూలు కూడా పై కనపరిచిన అర్హతలు కలిగి లేవు కస్తూరి, శ్రీ కస్తూరి శ్రీ చైతన్య(ఎవరెస్ట్ స్కూల్ ఓల్డ్) లిటిల్ ఫ్లవర్స్, ఐడియల్ స్కూల్ బ్లూ బెల్స్ ఈ పాఠశాలలలో కనీసం ఆక్సిజన్ స్థాయి కూడా సరిగా అందని తరగతి గదులు నిర్వహించడం విద్యార్థుల భద్రత ప్రమాణాలు ఎలా పాటిస్తున్నారో ఇక్కడే తెలిసిపోతుంది అయినా విద్యాశాఖ అనుమతులు ఇస్తూ రెన్యువల్స్ కూడా చేస్తూ వెళుతుంది మనుషులు నడవడానికి కూడా ఇబ్బంది ఉండే చిన్న చిన్న సంధులు గొందులలో పాఠశాల నిర్వహణ ఎలా సాధ్యం ఈ పాఠశాలలకు అనుమతులు ఇచ్చిందే ఇక్కడ చర్చించుకోవలసిన ప్రదానాంశం అలాగే కర్నూల్ నగరంలోనే కాకుండా జిల్లాలో రేకుల షెడ్లలో స్కూల్ నిర్వహణలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి నిజానికి ప్రతి స్కూలు అనుమతులు పొందాలి అంటే కచ్చితంగా ఆర్ సి గ్రూప్ బిల్డింగ్ తప్పనిసరి ఒక చిన్న ఆర్సి రూఫ్ రూమును చూయించి రేకుల షెడ్లలో నడుస్తున్న స్కూలు కర్నూలు నగరంలోని అనేకం ఉన్నాయి నేడు ఈ ఘటన రేపు ఏ స్కూల్లో అయినా జరగదని ఎవరు చెప్పగలరు ఇంత నిర్లక్ష్యంగా విద్యాశాఖ వ్యవహరిస్తున్న తీరు నిజంగా విస్మయానికి గురిచేస్తుంది దీనికి సంబంధించి ఏ విద్యార్థి సంఘాలు ఎందుకు మౌనం పాటిస్తున్నాయో అర్థం కావడం లేదు ఈ తీరున నేడు జరిగిన ఈ ఘటన ఒకరి మృతితో ముగిసింది రేపు ఇలాంటి ఘటనని లేదా మరే ఇతర ఘటన జరిగిన భారీ ప్రాణ నష్టం ఆతినిష్టం జరగక మానదు విద్యాశాఖ నిర్లక్ష్యానికి అభం శుభం తెలియని విద్యార్థులు బలి కావలసిందేనా ఇప్పటికైనా విద్యాశాఖ నియమ నిబంధనలకు లోబడి పాఠశాలలు నిర్వహిస్తే రేపు జరగబోయే ప్రమాదాలను నివారించడానికి ఆస్కారం ఉంటుంది ఇప్పటికైనా విద్యాశాఖ స్కూల్ యాజమాన్యాలు కళ్ళు తెరిచి పూర్తిస్థాయిలో అర్హతలు కలిగిన పాఠశాలలకే అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

## పవన్ టార్గెట్ వెనుక భారీ కుట్ర - జగన్ ఓ రాజకీయ ఉన్మాది

ఆ పార్టీ సీనియర్ నేత, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా స్పందించారు.జగన్ ఒక రాజకీయ ఉన్మాది.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు అంటూ మండిపడ్డారు. అందులోభాగంగానే కూటమి ప్రభుత్వంపై విష ప్రచారంతోపాటు, గత వారం రోజులుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జనసేన పార్టీపై బురద చల్లేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు.గుంటూరు జిల్లా తెనాలిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సోషల్ మీడియాను ఉపయోగించి ఇప్పుడు పవన్‌ను, జనసేనను టార్గెట్ చేస్తున్నారని, దీని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. సోషల్ మీడియాను కూడా వారి దుర్మార్గపు రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ ఏ విధంగానైనా అధికారం దక్కించుకునేందుకు కావాలనే కొందరితో పోస్టులు పెట్టించి అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంచిలీపట్నంలో ఏం జరిగిందనే దానిపై జనసేన అధినేత విచారణకు ఆదేశించారని, తమ పార్టీ నాయకులు, కార్యకర్తల తీరులో పొరపాటు ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు.జగన్.. అధికారంలో ఉండగా అంతకు మించిన దారుణాలు జరిగితే ఏమయ్యారని మనోహర్ ప్రశ్నించారు. జగన్ నియంతృత్వ పాలనను తట్టుకోలేని ప్రజలు ఇంటికి పంపినా.. జగన్‌లో మార్పు రాకపోవటం ఆయన అరాచక రాజకీయ నైజానికి నిదర్శనమన్నారు. రెచ్చగొట్టేందుకు వైసీపీ చేస్తున్న కుట్రలో చిక్కుకోవద్దని తమ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఎవరైనా సమాజంలో అలజడులు సృష్టిద్దామనుకున్నా, తమపై అసత్య ప్రచారాలు చేద్దామని చూసినా చట్టపరంగానే ఎదుర్కొంటామన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని నియంత్రించేలా చట్టాలను కఠినతరం చేయనున్నామని తెలిపారు. ఆత్మీయ సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయం సహాయ సహకారాలు అందించినట్లు వెల్లడించారు. నాడు అభివృద్ధి పాఠం.. ప్రగతి కి ప్రయోగశాలగా నిలిచిన సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. రెండు సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా రాలేదు..ఒక్క పని కూడా జరగలేదన్నారు. పాతవి ఆపారు.. కొత్త పనులు ఒక్కటి తేలేదని చెప్పారు. అ రోజు విజయాలను వార్తలుగా రాశారు ఇప్పుడు సిద్దిపేట అభివృద్ధి కష్టాల పై కూడా సిద్దిపేట జర్నలిస్ట్ లుగా బాధ్యత గా ఆలోచించి కథనాలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, వేలాది విద్యాసంస్థల మనుగడ ప్రమాదంలో పడిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని, ఇది సిగ్గుచేటని ఆయన విమర్శించారు.హరీశ్ రావు స్పందిస్తూ... "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు మూతపడే దుస్థితి నెలకొంది. సుమారు 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు సైతం వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఫీజు బకాయిల కోసం సోమవారం నుంచి విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు .ప్రభుత్వ ప్రాధాన్యతలను హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు.

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో బందీగా మారిందని, బీజేపీకి ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఈసీ, పూర్తిగా బీజేపీ ప్రయోజనాల కోసం పనిచేస్తోందని షర్మిల ఆరోపించారు. కేవలం ఎన్నికల సంఘమే కాకుండా సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ ప్రధాని మోదీ గుప్పిట్లో ఉన్నాయని, ఆయన ఆదేశాల మేరకే పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని, ఇది నేటి భారత ప్రజాస్వామ్య దుస్థితికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, దేశంలో జరుగుతున్న ఓట్ల అవకతవకలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను ఆమె ప్రస్తావించారు. కర్ణాటకలోని మహాదేవపుర నియోజకవర్గంలో ఏకంగా లక్ష దొంగ ఓట్లను నమోదు చేశారని, అవన్నీ నకిలీ ఫోటోలు, పేర్లు, చిరునామాలతో సృష్టించినవేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా, మహారాష్ట్ర ఎన్నికల సమయంలో పోలింగ్ చివరి గంటలో, అంటే సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య, అనూహ్యంగా 60 లక్షలకు పైగా ఓట్లు పోల్ అయ్యాయని, ఆ ఓట్లు ఎవరు వేశారో చెప్పడానికి ఈసీ వద్ద ఎలాంటి ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ లేదని ఆమె దుయ్యబట్టారు.ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తూ, వారికి అనుకూలంగా దొంగ ఓట్లను చేర్చడం ద్వారా ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమైందని తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలందరూ ఇందులో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.యంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు.హిందీ దివస్ సందర్భంగా జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు.

## 15 సెప్టెంబర్ 2023.. రాష్ట్ర ప్రజారోగ్య రంగంలో ఒక గొప్ప రోజు

ఒక గొప్ప రోజు.ఒక ముఖ్యమంత్రిగా పరిపాలనా కాలంలో నాకు అత్యంత సంతృప్తిని మిగిల్చిన రోజు. నేను ఒక మంచి పని చేయగలిగానన్న తృప్తి నాకు లభించింది. 1923 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో కేవలం 12 మెడికల్ కాలేజీలు ఉంటే, ఒక్క మా హయాంలోనే ఒకేసారి 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంక ల్పించాం. ఇందులో భాగంగా 2023 సెప్టెంబర్ 15న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను ఒకేసారి ప్రారంభించి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో గొప్ప అడుగు ముందుకేశాం.ఈ ఐదు కాలేజీల ద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవడం నాకు సంతోషాన్ని కలిగించింది. వీటితోపాటు పాడేరు, పులివెందుల కాలేజీలను కూడా అడ్మిషన్లకు సిద్ధం చేశాం. మిగిలిన కాలేజీల పనులను పూర్తి చేయాల్సిన ఈ ప్రభుత్వం ఆ 10 కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టేలా నిర్ణయం తీసుకోవడం అత్యంత దారుణం. ప్రజలంతా దీన్ని వ్యతిరేకిస్తున్నారు. తక్షణం ఈ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం" అంటూ వైఎస్ జగన్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక మాధ్యమాల గొంతు నులిమేందుకు రంగం సిద్ధమవుతోంది. ఎప్పటికప్పుడు ?ప్రభుత్వ వైఫల్యాలలను ఎండగడుతున్న సామాజిక మాధ్యమాల అణచివేతకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఒకదాన్ని ఏర్పాటు చేసింది. వీరి సిఫారసులు ఎలా ఉంటాయన్నది ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. కొంతకాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రభుత్వం తీరుతెన్నులను విమర్శిస్తున్న, వైఫల్యాలను ఎత్తి చూపుతున్న సామాజిక మాధ్యమాలను నకిలీలుగా ముద్రవేసే ప్రయత్నం జోరుగా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఏది ఫేక్ ఏది కాదన్నది అందరికంటే బాగా తెలిసింది ప్రజలకే. ?కానీ ప్రభుత్వం, టీడీపీలు రెండూ తాము చెప్పిన విషయాలే సత్యమని నమ్మించేందుకు, ప్రభుత్వంలో జరుగుతున్న రకరకాల అవినీతి కార్యకలాపాలు బయటకు రాకూడదన్నట్టు భావిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా ఇష్టారీతిన ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన బాబు, పవన్‌లు వైసీపీ ప్రభుత్వంలో స్వేచ్ఛ ఉండేది కాదని ఇప్పటికీ విమర్శిస్తుండటం విచిత్రం. ప్రతిపక్షంలో ఉండగా అన్ని వర్గాలను ప్రభుత్వంపై ఉసిగొల్పేలా రెచ్చగొట్టే ఉపన్యాసాలు దంచిన ఈ ద్వయం ఇప్పుడు మాత్రం ఎవరైనా గట్టిగా మాట్లాడినా సరే వారి సంగతి చూస్తామని, కొత్త చట్టాలు తెచ్చి అణచివేస్తామని అధికారికంగానే చెప్పుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో యూరియాకు పెద్ద కొరత ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ విషయాలనే సామాజిక మాధ్యమాలు బాగా హైలైట్ చేశాయి. దీంతో చంద్రబాబు తెగ ఆవేశపడిపోతున్నారు. సామాజిక మాధ్యమాలే లేని సమస్యలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఆఖరకు ఈ విమర్శ హద్దులు దాటి.. మనుషులా, పశువులా అనే వ్యక్తిగత స్థాయికి వెళ్లిపోయింది. ఈ క్రమంలోనే ఆయన రైతుల సమస్యను బహిర్గతం చేస్తున్న సాక్షి మీడియాపై కూడా తన అక్కసంతా వెళ్లగక్కుకున్నారు. టీడీపీ అనుబంధ మీడియా సాయంతో సాక్షిలో వచ్చే వార్తలు ఫేక్ అన్న ప్రచారం చేయాలన్నది ఆయన ఉద్దేశం.ప్రతిపక్ష నేత జగన్ కూడా ఏ విమర్శ చేసినా అందులో సహేతుకత ఉండేలా జాగ్రత్తపడతారు. కాగ్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలిచ్చిన సమాచారం ఆధారంగానే టీడీపీ ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతూంటారు.

# దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవిలా. ఆధ్వర్యంలో భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారంగా నిర్వహిస్తున్న దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అనే మహత్తర పోరాటానికి బలాన్ని చేకూర్చే విధంగా, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జరిగే సంతకాల సేకరణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని పరిస్థితి మన దేశంలో లేనందుకు రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు చాలా చింతిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ స్వాతంత్రం సంపాదించుకొని దేశం సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని రచించుకుని ప్రజలకు ఓటు హక్కు కల్పిస్తే అటువంటి ఓటు హక్కును కూడా ప్రజలు సక్రమంగా వినియోగించుకోకుండా ఈవీఎం



మిషన్లను పెట్టి ఓట్లను క్యాంపరింగ్ చేస్తూ ఉదాహరణకు హర్యానా రాష్ట్రంలో తీసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రాహుల్ గాంధీ పోరాటానికి పెద్ద ఎత్తున మద్దతు పలకటం చాలా సంతోషకరమైన విషయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికార సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శ్రీకాళహస్తి కలంకారి వస్త్రాలు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం )**
తిరుపతి వేదికగా జరిగిన జాతీయ స్థాయి మహిళా సాధికార సదస్సు శ్రీకాళహస్తి కళాత్మక వైభవాన్ని ప్రతిబింబించింది. ఈ సదస్సులో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రాధాన్యతను దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విశేషంగా కృషి చేశారు. శ్రీకాళహస్తి ప్రత్యేకతగా నిలిచే కలంకారి వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ఆయన సతీమణి బొజ్జల రిషిత రెడ్డి కలంకారి శారీలో సదస్సుకు హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సదస్సుకు విచ్చేసిన



మహిళా ప్రతినిధులకు కలంకారి వస్త్రాలను అందజేయడం ద్వారా శ్రీకాళహస్తి ఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ప్రతినిధులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడం విశేషం. అదే విధంగా మహిళా ప్రతినిధులు గుడిమల్లంలోని ప్రాచీన శ్రీ పరశు రామేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించడం ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తెచ్చిపెట్టింది. గతంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్‌గా ఉన్న దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్వామివారి ఆలయ చరిత్రను, రాహు–కేతు పూజల విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయడంతో ప్రతిరోజు 30 నుండి 40 వేల మంది భక్తులు దర్శనానికి తరలివస్తున్నారు. ఫలితంగా, ఒకప్పుడు ధూపదీప నైవేద్యాలకే కష్టంగా ఉన్న ఆలయ ఆదాయం, నేడు రాష్ట్రంలోని పలు ప్రముఖ దేవాలయాలకు, జాతరలకు, ఉత్సవాలకు సారె సమర్పించే స్థాయికి చేరుకుంది. ఇక, భారతదేశంలోని తొలి శివాలయం గుడిమల్లంలోని శ్రీ పరశు రామేశ్వర స్వామి వారి ఆలయ ప్రాధాన్యతను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అలాగే నియోజకవర్గంలో పుట్టిన కోయబొమ్మలు, కలంకారి వస్త్రాల తయారీ వంటి కళలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఆయన ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండు రోజుల పాటు జరిగిన మహిళా సాధికార సదస్సులో బొజ్జల రిషిత రెడ్డి కలంకారి శారీలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం, బొజ్జల కుటుంబ పాలనలో కళా ప్రోత్సాహానికి అద్దం పడింది.

# మద్దిమడుగు దేవాన్ష్ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రముఖ యూట్యూబర్ మరియు %వీ=% న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మద్దిమడుగు మునిరత్నం కుమారుడు అయిన మద్దిమడుగు దేవాన్ష్ యొక్క పుట్టినరోజు వేడుకలను శ్రీకాళహస్తి లో ఘనంగా జరిపారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ దగ్గర నుండి మరియు జిల్లా %ప్రా% దగ్గర నుండి పలుమార్లు ఉత్తమ ఆఫీసర్ గా ప్రశంసలు పొందిన శ్రీకాళహస్తి 1టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి, మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది రవి కుమార్ కుటుంబంతో సహా హాజరువడం మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో సులభంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఎలా నేర్చుకోవచ్చో అని ప్రత్యక్ష తరగతులు ద్వారా మరియు ఈజీ ఇంగ్లీష్ విత్ ప్రశాంత్ సార్ అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా నేర్పిస్తున్న యూట్యూబర్ ప్రశాంత్ మరియు పంచాయతీ సెక్రటరీ హరి దంపతులు, ఇండియన్ బ్యాంక్ ఉద్యోగిని యామిని మరియు శ్రీకాళహస్తి విలేకర్లు రంజిత్, సాయి, టీచర్ మస్తాన్ మరియు ఉపేంద్ర, బాబ్జి, శ్రీను మిత్రబృందం పాల్గొన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలలో దేవాన్ష్ ని పెద్దలందరూ భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. అదే విధంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ అక్కడకు వచ్చిన ప్రజలతో మరియు మహిళలతో మమేకమై మాట్లాడుతూ మహిళా రక్షణ వ్యవస్థపై భరోసా కల్పిస్తూ మాట్లాడారు. అదేవిధంగా దేవాన్ష్ ని ఆశీర్వదించి, చిన్నప్పటి నుండే అవ్వాలనే ఆ పిల్లాడి కోరిక బలంగా ఉందనే విషయాన్ని తల్లి తండ్రులు గమనించడం, దానికి తగ్గట్టుగా పిల్లాడిని




ప్రోత్సహించేలా కేక్ తయారుచేయించడం చాలా బాగా అనిపించిదన్నారు. అదే విధంగా ఇప్పుడున్నటువంటి ఆశయమే, పెద్దయ్యాక కూడ అది సాధించే దిశగానే ఎల్లప్పుడూ కృషి చేయాలని, ప్రతికూల పరస్థితుల వచ్చినప్పుడు కూడ వాటిని అనుకూల పరస్థితుల్లాగ మార్చుకుంటూ బాగా చదవాలని, అదే విధంగా బాగా చదివించాలని తల్లి తండ్రులను కోరారు.

# సమస్యల పరిష్కారానికై యూటీఎఫ్ 'రణభేరి'

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: ( రిపోర్టర్– రంజిత్ చిత్తూరి)**
ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై యుటిఎఫ్ రణభేరిని మోగించిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎస్ ప్రసాద్ అన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన యుటిఎఫ్ రణభేరి ప్రచార జాత మంగళవారం శ్రీకాళహస్తి పట్టణానికి చేరుకుంది. స్థానిక ఏపీ సీడ్స్ కూడలి వద్ద శ్రీకాళహస్తి ప్రాంత యుటిఎఫ్ నాయకులు జాతాకు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు కూటమి ప్రభుత్వం




పరిష్కారం చూపడం లేదని ప్రసాద్ అన్నారు. బదిలీలు, ప్రమోషన్లు పూర్తయ్యి మూణ్ణెల్లు కావొస్తున్నా ఉపాధ్యాయులను పాత స్థానాల్లోనే కొనసాగిస్తున్నారని, మినిమం టైం స్కేలు జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యా యులకు న్యాయంగా ఇవ్వాల్సిన 12వ పిఆర్‌సి ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వకపోగా, రూ.వేలాది కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారంతోపాటు ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై యుటియఫ్ చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులంతా జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రామచంద్రయ్య, మోహన్ బాబు, నిర్మల, మణి గండన్, సూర్య ప్రకాష్, మధు, వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరు రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలించిన..కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి


**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**



కావలి పట్టణంలోని ముసునూరు రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న రైల్వే అండర్ పాస్ పనులను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు మంగళవారం అధికారులు,నాయకులతో కలిసి పర్యవేక్షించారు. అండర్ పాస్ రెండు వైపులా తిరిగి పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అండర్ పాస్ పూర్తి అయితే కావలి పట్టణ ప్రజలకు మార్గం సుగమం కానుంది. ప్రజలకు ముసునూరు రైల్వే గేటు వద్ద పడిగాపులు తప్పనున్నాయి.

## ఘనంగా తంగేళ్లపాల్యం PACS చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణస్వీకారం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: ( రిపోర్టర్– రంజిత్ చిత్తూరి**



తొట్టంబేడు మండలం తంగేళ్ల పాలెం PACS చైర్మన్ భాస్కర్ మరియు సభ్యులు ధనంజయులు, బత్తయ్య ,ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి రైతులకు ఉపయోగపడే ప్రతి పనిని ముందుండి చేయాలని సూచించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ముందుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ మరియు సభ్యులు

## ఇకపై లక్కీ డిప్‌లో అంగప్రదక్షిణ టోకెన్లు

**తిరుమల,సెప్టెంబర్ 16, గాయత్రి వార్తలు :**



అంగప్రదక్షిణ టోకెన్ల కేటాయింపు విధానంలో టీటీడీ మార్పు తీసుకొచ్చింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న FIFO (First In First Out) పద్ధతి స్థానంలో లక్కీ డిప్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. టోకెన్లు మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో లక్కీ డిప్ సిస్టమ్ ద్వారా విడుదల అవుతాయి. డిసెంబర్ నెలకు సంబంధించిన అంగ ప్రదక్షిణ టోకెన్ల కోసం సెప్టెంబర్ 18వ లేది నుండి 20వ తేది వరకు లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన భక్తులకు ఈ టోకెన్లను కేటాయిస్తారు. శుక్రవారాలు మినహా ప్రతిరోజూ 750 టోకెన్లు, శనివారాల్లో 500 టోకెన్లు జారీ చేయడం జరుగుతుంది.

భక్తులు తిరిగి ఈ సేవ పొందేందుకు గడువు 90 రోజుల బదులు 180 రోజులుగా నిర్ణయించడం జరిగింది. ఈ మార్పును గమనించి అంగప్రదక్షిణ టోకెన్లు బుక్ చేసుకోవాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది.

## దేవాలయ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచనలు ఇచ్చిన బొజ్జల బృందమ్మ



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: ( రిపోర్టర్: రంజిత్ చిత్తూరు )**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన అనుబంధాలయమైన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న దేవాలయమును సందర్శించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసిన బొజ్జల బృందమ్మ మరియు బొజ్జల రిషిత రెడ్డి

## కావలి గ్రామ దేవత

**కావలి : గాయత్రి వార్తలు**



శ్రీ కలుగోళ శాంభవి దేవి దేవస్థానం నందు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శరన్నవ రాత్రి మహోత్సవాలకు సంబందించిన కరపత్రాలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.. ఆలయ ఈవో రాధాకృష్ణ, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## అమరావతి ఐకానిక్ వంతెన నమూనా ఎంపిక..

**కావలి : గాయత్రి వార్తలు**
ఆరు వరసలు.. 5.22 కిలోమీటర్ల పొడవుతో నిర్మాణం
రూ. 2,500 కోట్ల రూపాయలతో త్వరలో టెండర్లు
హైదరాబాద్–అమరావతి మధ్య తగ్గనున్న 35 కిలోమీటర్ల దూరం
అమరావతిని అనుసంధానం చేస్తూ ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మణం..
ఐకానిక్ వంతెన డిజైన్‌ను ఖరారు చేసిన సీఎం చంద్రబాబు..







# నవంబరులో జటాధర

'జటాధర' సినిమాతో థియేటర్లలో సందడి చేయనున్నారు సుధీర్‌బాబు. ఆయన.. సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కించారు. ఉమేశ్ కుమార్ బన్సాల్, ప్రేరణ అరోరా నిర్మించారు. శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం సోమవారం ప్రకటించింది. "దైవానికి.. దుష్టశక్తికి మధ్య జరిగిన సంగ్రామానికి చిహ్నంగా నిలిచే చిత్రమిది. భారతీయ పురాణాల్లోని ఓ ఆసక్తికర అంశాన్ని తీసుకుని మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందించాం. సుధీర్ ఇందులో శివ భక్తుడిగా కనిపిస్తారు. సోనాక్షి పాత్ర ఆశ్చర్యపరిచేలా ఉంటుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

# విజయ్ కోసం 'మమ్మీ' విలన్





విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఈ సినిమా ఇటీవలే చిత్రీకరణ ప్రారంభించుకుంది. ఇందులో విజయ్‌ను ఢీ కొట్టే విలన్ పాత్ర కోసం ప్రముఖ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూను రంగంలోకి దింపింది చిత్ర బృందం. ఆర్నాల్డ్ 'ది మమ్మీ', 'ది మమ్మీ రిటర్న్స్' చిత్రాలతో భారతీయ ప్రేక్షకులకూ సుపరిచితమైన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన విజయ్ దేవరకొండ సినిమాతో తొలిసారి భారతీయ చిత్రసీమలోకి అడుగు పెడుతున్నారు. ఈ సినిమాలో ఆయన పాత్ర అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఉండనుందని.. ఇప్పటికే తను ఈ చిత్ర సెట్లోకి అడుగు పెట్టారని.. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ కొనసాగుతోందని తెలిసింది.



# మేజర్ సాబ్..మీ వీరోచిత పోరాటం దేశానికి రక్ష - చిరంజీవి

కీర్తి చక్ర అవార్డు గ్రహీత మేజర్ మల్లా రామ్ గోపాల్ నాయుడు తన అభిమాని కావడం ఎంతో గర్వంగా ఉందని చిరంజీవి అన్నారు. దేశ రక్షణలో ఎప్పుడూ ముందుండే రియల్ హీరో తనను కలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రామ్ గోపాల్ ఫ్యామిలీతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. మేజర్‌పై ప్రశంసలు కురిపించారు."చిన్న వయసులోనే దేశ రక్షణ కోసం ఆయన చూపించిన శౌర్యపరాక్రమాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిస్తాయి. దేశమాత రక్షణలో ఉన్న ఓ గొప్ప సైనికుడు నా అభిమాని కావడం ఎంతో ఆనందాన్నిస్తోంది. ఆయన అభిమానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఆయన, ఆయన కుటుంబం ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అని చిరు పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్ నియంత్రణ రేఖ వద్ద జరిగిన దాడుల్లో పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టి, తోటి సైనికుల్ని రక్షించుకోవటంలో అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించారు రామ్‌గోపాల్ నాయుడు. అందుకుగానూ కీర్తిచక్ర అవార్డు అందుకున్నారు.

# కోహ్లీ బయోపిక్‌కు దర్శకత్వం వహించను.. ఎందుకంటే: అనురాగ్ కశ్యప్





టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ బయోపిక్ గురించి ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కోహ్లీ బయోపిక్ గురించి మాట్లాడారు. ఒకవేళ ఈ బయోపిక్ తెరకెక్కించే అవకాశం తనకు వచ్చినా చేయనని చెప్పారు. కోహ్లీ అంటే తనకు అభిమానం ఉన్నప్పటికీ బయోపిక్ స్వీకరించనని అన్నారు."కోహ్లీ ఇప్పటికే క్రికెట్ అభిమానులతో పాటు ఎంతోమంది దృష్టిలో హీరో. చిన్న పిల్లలు కూడా అతడిని విపరీతంగా అభిమానిస్తారు. ఒకవేళ నేను ఎవరిదైనా బయోపిక్ చేయాల్సివస్తే కష్టమైన సబ్జెక్ట్‌నే ఎంచుకుంటాను. ఒక సాధారణ వ్యక్తి జీవితాన్ని తెరపై చూపిస్తాను. కోహ్లీ చాలా గొప్ప వ్యక్తి. నాకు వ్యక్తిగతంగా తెలుసు. అందంలోనే కాదు.. వ్యక్తిత్వంలోనూ ఆయన ప్రశంసనీయుడు. త్వరగా ఎమోషనల్ అవుతాడు. ఒక్క మాటలో చెప్పాలంటే కోహ్లీ ఓ అద్భుతం" అని అనురాగ్ కశ్యప్ చెప్పారు.రూ.60 కోట్ల చీటింగ్ కేసు.. రాజ్‌కుంద్రాను 5 గంటలు ప్రశ్నించిన ముంబయి పోలీసులు ఇక కోహ్లీ బయోపిక్ గురించి వార్తలు రావడం ఇదేం తొలిసారి కాదు.. ఈ బ్యాటింగ్ మ్యాస్ట్రోపై బాలీవుడ్ బడా నిర్మాణసంస్థ సినిమా తీయనుందంటూ గతంలో వార్తలు వచ్చాయి. అంతేకాదు, అందులో టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ నటించనున్నాడని కూడా అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. ఈ విషయంపై అప్పుడు రామ్‌చరణ్ మాట్లాడుతూ.. 'కోహ్లీ నాకు చాలా ఇష్టమైన క్రికెటర్. అతడు ఎంతోమందికి స్ఫూర్తి. నాకు తన పాత్ర పోషించే అవకాశం వస్తే ఎంతో సంతోషిస్తా. అది అద్భుతంగా ఉంటుంది" అంటూ తన కోరికను బయటపెట్టారు.

# యక్షగాన కళను కాపాడుకోవాలని చేసిన చిత్రమిది

"నా 12ఏళ్ల కల 'వీర చంద్రహాస'. ఈ చిత్రం యక్షగానం సంస్కృతిని చూపిస్తుంది. ప్రేక్షకుల్ని ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది" అన్నారు సంగీత దర్శకుడు రవి బస్రూర్. ఇప్పుడాయన దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, శిథిల్ శెట్టి ప్రధాన పాత్రలు పోషించారు. దీన్ని నిర్మాతలు ఎమ్‌వీ రాధాకృష్ణ, జేమ్స్ దబ్బ్యాకొమ్ము ఈ నెల 19న తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు రవి బస్రూర్ మాట్లాడుతూ.. 'నేను చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగిన యక్షగాన కళతో ఈ సినిమాని రూపొందించా. ఓ వ్యక్తి జీరో నుంచి హీరోగా ఎలా ఎదిగాడన్నది ఈ కథలో ఉంటుంది. మన సంస్కృతిని కాపాడుకోవాలనే బాధ్యతతో ఈ సినిమా చేశా" అన్నారు.




# పవన్‌లా ధైర్యంగా మాట్లాడేవాళ్లను ఇప్పటివరకూ చూడలేదు - ప్రియాంక

పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ 'ఓజీ' సరసన అలరించేందుకు సిద్ధమయ్యారు నటి ప్రియాంక మోహన్. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ రూపొందిస్తున్న సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో ప్రియాంక తాజాగా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకుంది. పవన్‌తో వర్క్ చేయడం ప్రారంభించిన తర్వాత ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. పవన్ కల్యాణ్ అద్భుతమైన వ్యక్తి అని ప్రశంసించారు.



**ఈ స్క్రిప్ట్ మీ దగ్గరకు ఎలా వచ్చింది?**

ప్రియాంక: ఈ మూవీని ప్రకటించిన తర్వాత నన్ను ఎంపిక చేశారు. వీడియో కాల్‌లో స్టోరీ నెరేట్ చేశారు. వినగానే ఓకే చేసేశాను.

**'ఓజీ'లో మీ పాత్ర ఎలా ఉండనుంది?**

ప్రియాంక: 1980లో కథ ఇది. నా లుక్ కూడా అలానే ఉంటుంది. అమాయకమైన అమ్మాయిలా కనిపిస్తాను. 'ఓజాస్ గంభీర' పాత్రలో పవన్ అదరగొట్టారు.

**సువ్వీ సువ్వీ పాట హిట్ అయింది కదా? ఎలా అనిపిస్తోంది?**

ప్రియాంక: ఈ సినిమాలో నాకు చాలా ఇష్టమైన పాట. రెండేళ్ల నుంచి ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురుచూశాను. అందరికీ నచ్చడం ఆనందంగా ఉంది. సినిమాలో మొదట కంపోజ్ చేసింది ఈ పాటనే. నేను ఇంకా సినిమా చూడలేదు.

**పవన్ క్రేజ్ చూసి ఏమనుకున్నారు?**


ప్రియాంక: పవన్ గురించి నేను బెంగళూర్‌లో ఉన్నప్పుడే విన్నాను. సెట్స్‌లో అందరినీ ఒకేలా చూస్తారు. బుక్స్ గురించి చెప్పేవాళ్లు. అప్పుడప్పుడు పాలిటిక్స్ గురించి మాట్లాడేవారు. పవన్‌తో వర్క్ చేయడమే ఒక మెమొరీ. ఆయనకు బిడియం ఎక్కువ.

**పవన్ డిప్యూటీ సీఎం అవకముందు నుంచే ఇందులో నటిస్తున్నారు కదా.. డిప్యూటీ సీఎం అయ్యాక ఏమైనా మార్పులు కనిపించాయా?**

ప్రియాంక: ఈ ప్రశ్నకు సమాధానం నేను నిజాయితీగా చెబుతాను. డిప్యూటీ సీఎం అవకముందు ఎప్పుడూ ఆలోచిస్తూ ఉండేవారు. డిప్యూటీ సీఎం అయ్యాక కొంచెం హ్యాపీగా ఉన్నారు. కానీ, ఆయనకు ఇప్పుడు ఇంకా బాధ్యత పెరిగింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు కొంచెం నవ్వుతున్నారు. అంత పెద్ద హోదాలో ఉన్నప్పటికీ చాలా సింపుల్‌గా ఉంటారు.

**మీకు రాజకీయాలపై ఆసక్తి ఉందా?**

ప్రియాంక: కొంచెం కూడా లేదు. ఈ సినిమా చేస్తున్నప్పుడే పవన్ ప్రసంగాలకు సంబంధించిన వీడియోలు చూశాను. ఆయనలా ధైర్యంగా మాట్లాడేవారిని నేను ఇప్పటివరకూ చూడలేదు.



**సోషల్ మీడియా ఎక్కువగా ఉపయోగిస్తారా?**

ప్రియాంక: మొదటినుంచి తక్కువే. నా దృష్టిలో సోషల్ మీడియా చూడటమంటే సమయాన్ని వృథా చేసుకోవడమే. నా సోషల్ మీడియా అకౌంట్స్ అన్నీ నా టీమ్ చూసుకుంటుంది.

# భద్రకాళి ఎవరినీ నిరుత్సాహపరచదు - విజయ్ ఆంటోనీ

ఇటీవలే 'మార్గన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన హీరో విజయ్ ఆంటోనీ ఇప్పుడు 'భద్రకాళి'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. అరుణ్ ప్రభు దర్శకత్వంలో రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. రియా, తృప్తి రవీంద్ర నాయికలు. ఈ చిత్రం ఈనెల 19న విడుదల కానున్న నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. "ఓ విభిన్నమైన రాజకీయ నేపథ్య చిత్రమిది. 'భద్రకాళి' కచ్చితంగా ఎవరినీ నిరుత్సాహపరచదు" అన్నారు. నిర్మాత సురేశ్‌బాబు మాట్లాడుతూ.. "ఈ సినిమాని తెలుగులో మేము విడుదల చేయనుండటం సంతోషంగా ఉంది" అన్నారు.



# నేనే కాదు అందరూ అదే ఫీలయ్యారు: షారుక్ తనయుడిపై బాబీ దేవోల్ ప్రశంసలు

పాత్రలకు తగ్గట్టు ఆర్టిస్టుల నుంచి నటన రాబట్టుకోవడంలో ఓ దర్శకుడిగా ఆర్యన్‌ఖాన్ విజయవంతమయ్యాడని బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ అన్నారు. 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' ద్వారా తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించాడని కొనియాడారు. అందులో నటించిన వారందరి ఫీలింగ్ అదేనని తెలిపారు. ఆర్యన్ మరెవరో కాదు హీరో షారుక్‌ఖాన్ తనయుడు. 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' వెబ్‌సిరీస్‌తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సిరీస్ ఈ నెల 18 నుంచి ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానున్న సందర్భంగా ప్రమోషన్స్‌లో బాబీ దేవోల్ పాల్గొన్నారు.

"ఈ సిరీస్ గురించి ఆర్యన్ ఫోన్ చేసినప్పుడు.. స్క్రిప్టు చదవకుండానే నటించేందుకు అంగీకరించాలనుకున్నా. కానీ, కథ వినాల్సిందేనని ఆర్యన్ పట్టుబట్టడంతో కాదనలేకపోయా. దర్శకుడిగా తనకేం కావాలో ఆర్యన్‌కు స్పష్టత ఉంది. అతడు పర్‌ఫెక్షనిస్ట్" అని ప్రశంసించారు. బాలీవుడ్‌లో ఎలాంటి ఈగోలు లేవన్నారు. షారుక్ కుటుంబంతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హిందీ చిత్ర పరిశ్రమ చుట్టూ తిరిగే ఈ సిరీస్‌లో లక్ష్య, సహేర్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. షారుక్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, ఆమిర్‌ఖాన్, దర్శకుడు రాజమౌళి తదితరులు అతిథి పాత్రల్లో సందడి చేయనున్నారు.



